# ప్రజలకు సేవ చేసేందుకే ముందుకు

# వచ్చాఅవకాశం ఇవ్వండి

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

## 59వ డివిజన్ కార్పొరేషన్ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్





**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 4:**
పదవుల కోసం పార్టీలు మారే వాళ్లకు కాకుండా, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవచేసే వారిని కార్పొరేషన్ ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలంటూ 59వ డివిజన్ సిపిఐ పార్టీ అభ్యర్థి మహమ్మద్ ఇమ్రాన్ వినూత్న ప్రచారం చేపట్టారు. సిపిఐ, టీడీపీ బలపరిచిన అభ్యర్థి ఇమ్రాన్ స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి కూలిలైన్ లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం చేపట్టారు. సమాజ సేవ చేస్తూ వస్తున్న తాను స్థానిక ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ల ఆశీస్సులతో ఈనెల 11న జరుగనున్న కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 59 డివిజన్ నుండి సిపిఐ, టీడీపీ, ప్రజా సంఘాలు బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నట్టు తెలిపి కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి తనని గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు, ప్రతి గల్లీకి ఇరువైపులా డ్రైనేజీలు, పెండింగ్ లో ఇంటి పట్టాలను క్లియర్ చేపించి రిజిస్ట్రేషన్ చేపిస్తానని, ఏరియాలో ఉన్న పార్కును అభివృద్ధి చేసి అందుబాటులో తెస్తానన్నారు.

# మరో అవకాశం ఇవ్వండి

# మరింత అభివృద్ధి చేస్తాం

## ప్రచారంలో దూసుకుపోతున్న 56 డివిజన్

## కార్పొరేటర్ అభ్యర్థి బాలిశెట్టి సత్యభామ

**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 4 :**
కొత్తగూడెం కార్పొరేషన్ మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కార్పొరేటర్ లుగా గెలిపించుకోవాలని 56 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బాలిశెట్టి సత్యభామ అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని గాజులరాజం బస్తీని అభివృద్ధి చేసేందుకు 56వ డివిజన్ కార్పొరేటర్ గా మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతు ముమ్మర ప్రచారం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి విజవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకేళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థుల ఆమె ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా 56వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బాలిశెట్టి సత్య భామ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు రాష్ట్రాన్ని, ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో జరుగుతున్నదన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీలు పకడ్బందిగా అమలవుతున్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహాలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500 వంటగ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2లక్షలలోపు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు విరివిగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఇవే కాక రైతుభరోసా, రైతుభీమా, కళ్యాణ లక్ష్మీ, షాధిముభారక్ వంటి పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో గాజులరాజం బస్తీ అభివృద్ధికి అన్నిరకాలుగా కృషి చేశానని ఆమె స్పష్టం చేశారు. సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటికి ఇబ్బంది లేకుండా బోర్ల ఏర్పాటు, నీటి ఎద్దడి లేకుండా ఉండేలా శాశ్వత పరిష్కారం కోసం 10లక్షల లీటర్ల కెపాసిటీ తో వాటర్ ట్యాంక్ నిర్మాణం, అర్హులైన వారికి 75గజాల స్థలం, ఇందిరమ్మ ఇళ్ళు, 76 జీఓ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ చేయించినట్టు తెలిపిన ఆమె కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం సహాయ నిధి చెక్కులను సాంక్షన్ చేయించడం జరిగిందని, కొన్ని ఆటంకాలు ఎదురైన స్థానిక ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా కమ్యూనిటి హల్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.